ప్రియమైన విద్యార్థులారా,

తమ ప్రతిభ వలన దేశ, విదేశాల్లో పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న మా గౌరవనీయులైన పూర్వ విద్యార్థులను వజ్రోత్సవ వేడుక శుభసమయాన కలుసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా.

శ్రీ వేణుగోపాలస్వామి సంస్కృత ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులందరూ వజ్రోత్సవ వేదిక ద్వారా ఉపాధ్యాయులు మరియు సిబ్బందితో చదువులమ్మ ఒడిలో మరోసారి సమ్మేళనమవడానికి తీసుకున్న చొరవ పట్ల నేను చాలా గర్వపడుతున్నాను.

చదువుకున్న పాఠశాల, పుట్టిన ఊరి కోసం కలిసికట్టుగా పూర్వ విద్యార్థులు సంఘంగా ఏర్పడి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రోత్సహించాలనే చేపట్టిన మహా సంకల్పంలో ప్రతి పూర్వ విద్యార్థి భాగస్వాములవ్వడం నిజంగా అభినందనీయం.

చేకురపాడు అనే మారుమూల గ్రామంలో కొద్దిమంది విద్యార్థులతో శ్రీ వేణుగోపాలస్వామి సంస్కృత ఉన్నత పాఠశాల ప్రారంభమై ఎంతో మందిని తీర్చిదిద్దింది. పుట్టిన ఊరి పిల్లల ఉన్నత చదువుల కోసం వ్యవస్థాపక సభ్యుల సంకల్ప దీక్ష మరియు మా ఉపాధ్యాయుల ఎంతో కీలక బాధ్యతాయుతమైన పరిశోధనాత్మకమేధస్సు, సాహసోపేతమైన స్ఫూర్తి మరియు నిర్మాణాత్మక వైఖరులతో విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసిపిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, సంపూర్ణవ్యక్తిత్వాన్ని పెంపొందింపజెసి ఉన్నత స్థాయికి ఎదగడానికి భావి భారత పౌరులగా తీర్చిదిద్దడములో పాఠశాల ఎంతో దోహదపడింది

ప్రతి పూర్వ విద్యార్థి తాము చదువుకున్న పాఠశాల రుణాన్ని కొంతైనా తీర్చుకుని, కృతజ్ఞత తెలియచేసుకోవాలనే ఆలోచన వచ్చిన వారికి, పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసి సంఘటితంగా వజ్రోత్సవ వేడుకలను అద్భుతంగా నిర్వహించడం ద్వారా పదిమందికీ తెలియజేయాలనే సోషల్ రెస్పాన్సిబిలీ తో పాటు పాత స్నేహాలను పునరుద్ధరించడానికి, కొత్త సంబంధాలను పెంపొందించడానికి మరియు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా మా విద్యార్థుల విభిన్న విజయాలు మరియు విజయాలను ప్రదర్శించడానికి ఒక వేదికగా ఉపయోగపడతాయని నేను దృఢముగా విశ్వసిస్తున్నాను

నేను ప్రధానోపాధ్యాయులుగా సుదీర్ఘ కాలం పదవీ బాధ్యతలు నిర్వహించిన చేకూరపాడు శ్రీ వేణుగోపాలస్వామి సంస్కృత ఉన్నత పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఉన్నందుకు మీ అందరికీ శుభాబివందనములు. ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భములో పాఠశాల నిర్వహణకు ఎంతో మంచి మనస్సుతో సేవా దృక్పథంతో అన్ని విధాలా ప్రోత్సాహించిన వ్యవస్థాప కార్యవర్గ సభ్యులకు, స్థానికులకు, పరిసర గ్రామాల పెద్దలకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. పుట్టినగడ్డను, చదువుకున్న పాఠశాలను, చదువు నేర్పిన గురువులను మరవొద్దు అనేది భావిభారత పౌరులకు నేనిచ్చే సందేశం. తాము చదువుకున్న పాఠశాలకు ఇలాంటి సేవలు అందిస్తే పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందుతాయి మీలో ప్రతి ఒక్కరితో మళ్లీ అనుభూతులను జ్ఞాపకాలను, పంచుకునేందుకు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము కలిసికట్టుగా పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, స్థానికులు పాఠశాల 60 వసంతాల వజ్రోత్సవాలను జయప్రదం చేయాలని కోరుకుంటున్నాను

శుభాశీస్సులతో

తన్నీరు గురవయ్య
విశ్రాంత ప్రధానోపాధ్యాయులు